dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

| కరీంనగర్ | సపుటి: 01 | సంచిక: 31 | ఆదివారం 20 సెప్టెంబర్ 2026 |
|---|---|---|---|

## కరీంనగర్ సిటీ సమాచారం

### కరీంనగర్ లో శనివారం నాటి బంగారంధరలు



KARIMNAGAR TOWN GOLD, SILVER & JEWELLERY MERCHANTS WELFARE ASSOCIATION
Karimnagar - 505 001, Telangana.
కరీంనగర్ టౌన్ గోల్డ్, సిల్వర్ & జువెల్లరీ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్
(రి.నెం. 2/2010)

Please Scan Every Month to Pay Membership Fee

తేది: 19 SEP 2026
సమయం: మధ్యాహ్నం 12-00

| వస్తువు | తులం ధర | 10 గ్రాIIల ధర |
|---|---|---|
| బంగారం ధర 999 | 176000 | 150900 |
| వెండి ధర 999 | 2730 | 2340 |
| ఆర్నమెంట్ ధర (+) చార్జీలు అదనం | | 140340 |

ధరలు ఎప్పటికప్పుడు మారును, కావున గమనించగలరు.




# భూభారతి రీసర్వే విజయవంతానికి ఇన్నోవేటివ్‌గా పనిచేయాలి

- రైతులతో నిత్యం మమేకమయ్యే వ్యవసాయ అధికారులు వారిని చైతన్యపరచాలి..
- రైతులు స్వచ్ఛందంగా పాల్గొనేలా ప్రోత్సహించాలి..
- రీసర్వేలో వ్యవసాయ అధికారుల పాత్ర కీలకం..
- ఆయిల్‌పామ్ సాగులో కరీంనగర్‌ను ఆదర్శంగా నిలపాలి..
- కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ డీసీ :**

భూభారతి రీసర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు వినూత్న ఆలోచనలతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులతో వ్యవసాయ అధికారులకు నిత్య సంబంధం ఉంటుందని, ఈ అనుబంధాన్ని సద్వినియోగం చేసుకుని రైతులను చైతన్యపరిచి రీసర్వేకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా చేయాలని అన్నారు.

శనివారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.

**రైతులకు అవగాహన కల్పించాలి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీసర్వేలో వ్యవసాయ అధికారులు క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో రీసర్వే జరుగుతున్న సమయంలో రైతులకు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు. రెవెన్యూ బృందాలు, సర్వేయర్లతో సమన్వయం చేసుకుంటూ రీసర్వే సజావుగా సాగేలా సహకరించాలని ఆదేశించారు.

కరీంనగర్ జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, ప్రస్తుతం 16 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లతో వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలన్నారు.

**వినూత్న ఆలోచనలతో ముందుకు..**

రీసర్వేను నిర్ణీత లక్ష్యంతో పూర్తి చేసేందుకు అధికారులు సంప్రదాయ విధానాలకే పరిమితం కాకుండా వినూత్న పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ రీసర్వే ఉద్దేశం, ప్రయోజనాలను వివరించి వారి భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.

**ఆయిల్‌పామ్‌లో కరీంనగర్ ఆదర్శం కావాలి**

ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో కరీంనగర్ జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను విస్తృతంగా వివరించి, మరింత మంది రైతులు సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఆయా మండలాల్లోని అధికారులు రైతులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.

**శాఖల మధ్య సమన్వయం అవసరం**

వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ఉద్యానవన శాఖ అధికారులు మండల స్థాయి అధికారులతో సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రీసర్వే ప్రక్రియలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని రెవెన్యూ బృందాలు, సర్వేయర్లకు సహకరించాలని అన్నారు. అదే విధంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు రైతులకు నిరంతరం మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ). శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కిషన్‌రావు, ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రోహిత్ చింతల, ఏడీఏలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు వర్ష సూచన

## మరో 3 రోజులు అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు!

**హైదరాబాద్ డీసీ:**

తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు (సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు) పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈదురుగాలులు, ఈదురు గాలులతో జాగ్రత్త:

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలు ఉన్నాయి. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని, బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

నైరుతి రుతుపవనాల నిష్క్రమణ షురూ:

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే రాజస్థాన్ సరిహద్దుల నుంచి ఇవి పూర్తిగా వెనక్కు తగ్గినట్లు ఐఎమ్‌డీ వెల్లడించింది. రాబోయే రోజుల్లో మిగతా ప్రాంతాల నుంచి కూడా ఇవి క్రమంగా నిష్క్రమించనున్నాయి.

**అల్పపీడనం, వాయుగుండం ప్రభావం:**

బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడన తుఫాను మరియు వాయుగుండం ప్రభావం వల్లే తెలంగాణలో ఈ వర్షాలు పడుతున్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# పెద్దపల్లిలో గణపతి నిమజ్జన శోభాయాత్రపై శాంతి సమావేశం..

**మత సామరస్యం, సోదరభావంతో ఉత్సవాలు నిర్వహించాలి: డీసీపీ రామ్‌రెడ్డి**



**పెద్దపల్లి**

గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యం, సోదరభావంతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా శనివారం పెద్దపల్లి పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్లో టౌన్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీసీపీ రామ్‌రెడ్డి,ఏసీపీ జి.కృష్ణ హాజరై మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని మతాల పెద్దలు,ఉత్సవ కమిటీ సభ్యులతో ముందస్తుగా శాంతి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సమాజంలో శాంతి,సోదరభావం, పరస్పర గౌరవం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా యువతకు శాంతి, సంయమనం, పరస్పర గౌరవంపై అవగాహన కల్పించాలని మతపెద్దలు, సమాజంలోని పెద్దలను కోరారు.ఎక్కడైనా చిన్నపాటి సంఘటన లేదా వివాదం జరిగినా ఆవేశానికి లోనై ఎక్కువ మందిని సమీకరించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమస్యలను ఎవరూ స్వయంగా పరిష్కరించేందుకు ప్రయత్నించకూడదని స్పష్టం చేశారు.గణపతి విగ్రహాల ఏర్పాటు ప్రాంతాల్లో సమస్యలు తలెత్తినా,నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి ట్రాఫిక్, రహదారులు,నిమజ్జన సమయం,విగ్రహాల సంఖ్య వంటి అంశాల్లో ఇబ్బందులు ఉన్నా ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరిస్థితులను పరిశీలించి అవసరమైన భద్రతా,సమన్వయ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.నిమజ్జన శోభాయాత్రలో అన్ని మతాల విశ్వాసాలు, ప్రార్థనా స్థలాలు, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.శోభాయాత్ర మార్గాలకు సంబంధించి ప్రత్యేక అంశాలు ఉంటే ముందుగానే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

డీజేలకు అనుమతులు లేవని, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. ఉత్సవాలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, ఎస్సై నరేష్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,తహసీల్దార్ రాజయ్య,ఆర్అండ్‌బీ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏడీ,హెల్త్ డిపార్ట్‌మెంట్, ఇతర శాఖల అధికారులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**నిమజ్జన మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులు**

**తలెత్తకుండా ముందస్తు చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**రామగుండం :**

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి తెలిపారు.శనివారం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోలివాడ గోదావరి నది వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను గోదావరిఖని ఏసీపీ రమేష్,సీఐ కృష్ణ కుమార్‌లతో కలిసి డీసీపీ పరిశీలించారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, బుధవారం జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీసులు, మున్సిపల్,విద్యుత్ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ఊరేగింపు, నిమజ్జన మార్గాలను ముందుగానే పరిశీలించాలని సూచించారు. రహదారులపై ఉన్న గుంతలు, అడ్డంకులు,విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలను గుర్తించి అవసరమైన మరమ్మతులు, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వినాయక విగ్రహాల ఊరేగింపునకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, ఊరేగింపు మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ప్రజలు,ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి, నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో

# 20 ఏళ్లుగా కొనసాగుతున్న వినాయక చవితి వేడుకల సంప్రదాయం..

## మచ్చ ఎంగయ్య, స్వర్గీయ గణబోయిన నందయ్య బాటలో కుమారుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**పెద్దపల్లి**

వినాయక చవితి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్‌లో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న వినాయక చవితి వేడుకలు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు.గతంలో మచ్చ ఎంగయ్య, స్వర్గీయ గణబోయిన నందయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని వారి కుమారులు గణబోయిన రాజేందర్,మచ్చ శ్యామ్ అదే అనవాయితీని కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా నందన గార్డెన్‌లో ప్రత్యేకంగా గణనాథుడిని ప్రతిష్ఠించి,వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ వేడుకలకు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

20 ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం..

వినాయక చవితి వేడుకల్లో భాగంగా గత 20 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా భక్తులకు అన్నదానం చేస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.అలాగే వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ చిన్నారులు, యువతలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నారు. దీంతో నందన గార్డెన్‌లో వినాయక చవితి వేడుకలు ప్రతి సంవత్సరం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.తమ పెద్దలు ప్రారంభించిన ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని రెండు దశాబ్దాలుగా కొనసాగిస్తూ,భక్తులకు సేవలందిస్తున్న గణబోయిన రాజేందర్, మచ్చ శ్యామ్‌లను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఇదే సంప్రదాయం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ,**

**బాలల అక్రమ రవాణా నిర్మూలనపై విస్తృత అవగాహన**

**బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి**

పెద్దపల్లి, :

బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణ, బాలల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.

బాలల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అవగాహన పోస్టర్‌ను సాధన సంస్థ డైరెక్టర్ డా. ఆలూరి కామేశ్వరి తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,

బాలల హక్కులను పరిరక్షించడం, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

బాలల హక్కులకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బాలల సమస్యలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వారికి అవసరమైన రక్షణ, సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన

బాల్య వివాహాల వల్ల బాలికలపై పడే ప్రభావం, బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల విద్య, భవిష్యత్తుపై కలిగే నష్టాలపై తల్లిదండ్రులు, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# కళాకారులను ఆదుకోవాలి

**నెలకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించాలి**

**పెద్దపల్లిలో ఉద్యమ కళాకారులకు ఘన సన్మానం**



పెద్దపల్లి :

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాట, వివిధ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వక్తలు కోరారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుద్యోగ కళాకారులకు నెలకు కనీసం రూ.5 వేల ఆర్థిక సాయం అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్‌లో సమతా ఫౌండేషన్, సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఉద్యమ కళాకారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

సమతా ఫౌండేషన్ చైర్మన్, సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. ఉద్యమ కళాకారులను శాలువాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో హసత్కరించారు.

సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నాగేశ్ మాట్లాడుతూ.. కళాకారులు తమ వ్యక్తిగత బాధలు, ఆర్థిక ఇబ్బందులను బయటకు చెప్పుకోకుండా ప్రేక్షకులను ఆటపాటలతో అలరిస్తున్నారని అన్నారు. సమాజం కోసం సేవలందిస్తున్న కళాకారుల జీవన పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలని, నిరుద్యోగ కళాకారులకు నెలకు కనీసం రూ.5 వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. కళాకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సమతా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు విద్య, నివాస సదుపాయాలు కల్పించడంతోపాటు గ్రంథాలయాల ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సమతా సైనిక దళ్ జిల్లా కన్వీనర్ దుర్గం విశ్వనాథ్ తెలిపారు. సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్న ఫౌండేషన్ దంపతుల సేవలను కళాకారుల తరఫున వెంకటేశ్ అభినందించారు.

కార్యక్రమంలో ఏలేశ్వరం వెంకటేశ్, కే. విశ్వనాథ్, గోపగాని సారయ్యగౌడ్, కూకట్ల కుమార్, గాండ్ల మల్లేశం, దహేగామ ఉమామహేశ్వరరావు, గూళ్ల రాజు, కోడిపుంజుల రాజన్న, తాండ్ర సదానందం, డాక్టర్ మంద భాస్కర్‌యాదవ్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బొంకూరు లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి, నారా వినోద్, పోరెడ్డి వెంకన్న, బియ్యాల స్వామి, పెండ్లి మల్లన్న, రెడ్డి రాజుల సంపత్, ఈదునూరి నరేశ్, శ్రీపల్లి రాజేశం, పరకాల లక్ష్మీనారాయణగౌడ్, డాక్టర్ నంబయ్య, డాక్టర్ రవి, రత్నకుమార్, భూమిరెడ్డి బరుపాటి లచ్చయ్య, గాలిపెల్లి దుర్గయ్య, భీమయ్య, బక్కన్న కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నీటి సమర్థ వినియోగంతో అధిక దిగుబడులు సాధించాలిలి**

**సాంప్రదాయ సాగు పద్ధతుల నుంచి ఆధునిక విధానాల వైపు రైతులు మారాలి**

**విజయవంతమైన రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలిలి**

**ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**'వరి వరహాలు' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి :

వరి సాగులో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించేలా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.